క్లుప్తంగా

ప్రజాగర్జన సభ జయప్రదం చేయండి



రామకృష్ణాపూర్: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామకృష్ణాపూర్/దండేపల్లి: సీపీఐ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఈనెల 11న నిర్వహించే ప్రజాగర్జన బహిరంగ సభ జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేని శంకర్ పిలుపునిచ్చారు. బహిరంగ సభ పోస్టర్లను దండేపల్లిలో ఆయన, ఆర్కే1ఏ గనిలో నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. కార్మికులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు లక్ష్మణ్, ఖలీందర్‌అలీ ఖాన్, దాసు, చంద్రశేఖర్, రాజేష్, దేవవరం, రమణారెడ్డి, రవి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అక్బర్‌అలీ, ఇప్పకాయల లింగయ్య, సురమల్ల వినయ్, గాజుల రాయమల్లు, కోటిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



నక్కలపల్లిలో ప్రచారం చేస్తున్న రమేశ్

కోటపల్లి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నూకల రమేశ్ అన్నారు. నక్కలపల్లి, కోటపల్లి గ్రామంలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటా కాంగ్రెస్ పథకాలను వివరించారు. అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను గ్రామస్తులతో చర్చించారు. ఇందిరమ్మ ఇల్లుతోపాటు రైతులకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. నిరుద్యోగ భృతితోపాటు గ్యాస్ సిలిండర్ ధర రూ.500 చేస్తామని పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్ ప్రసాద్, నాయకులు సంపత్, సుఖేందర్, జనగామ తిరుపతి ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి



గేదె మృతదేహం

చెన్నూర్‌రూరల్: మండలంలోని కాంబోజిపేట సమీపంలో రైతు పెండ్లి శంకర్‌కు చెందిన గేదె శుక్రవారం విద్యుత్‌షాక్‌తో మృతిచెందింది. గ్రామ సమీపంలో రోజులాగా గేదె మేతకెళ్లగా అక్కడ 11 కేవీ విద్యుత్ తీగ తెగిపడటంతో అక్కడిక్కడే మృతిచెందింది. దీని విలువ రూ.60 వేలు ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బాధిత రైతు కోరాడు.

దశాబ్ది ఉత్సవాలతో ఒరిగేదేమీ లేదు



మాట్లాడుతున్న భవాని

తాండూర్: దశాబ్ది ఉత్సవాలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ భవాని అన్నారు. తాండూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణలో భూగర్భ గనులు ప్రారంభించి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. బలహీన వర్గాలకు ఆర్థిక స్వావలంబన కోసం స్వయం ఉపాధి పథకాలు మంజూరు చేసి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి మొండి చేయి చూపించారన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ టీఆర్ఎస్ శ్రేణులకే చెందుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఎండీ గౌస్, రత్నం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని గురు నానక్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించే మజ్లిస్–ఈ–జిక్రీ ఎ సులూక్ కార్యక్రమ పోస్టర్‌ను స్థానిక ఐబీ ఆవరణలో ముస్లిం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం సభ్యుడు ఇర్షాద్ మాట్లాడుతూ కార్యక్రమానికి ఖాన్ కాయే మహ్మది అజ్మీరా సుసురతి, పీఠాధిపతి హజరత్ సయ్యద్, షామీర్ సుసురత్ అలీఖాద్రి చిష్టి సబరి హాజరవుతారని తెలిపారు. ముస్లిం సోదరులు తరలిరావాలని కోరారు. సభ్యులు అజ్మద్ చిష్ట, యాకూబ్ పాషా చిష్టి, సోహెబ్ చిష్టి పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా జంక్షన్లు

- ప్రారంభించి.. వదిలేశారు
- ఏర్పాటు చేయని సైన్‌బోర్డులు, రేడియం స్టిక్కర్లు
- తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు



ఐబీ చౌరస్తాలో ఇష్టారీతిన వెళ్తున్న వాహనాలు



లక్ష్మీటాకీస్ వద్ద..



బెల్లంపల్లి చౌరస్తా వద్ద..

మంచిర్యాలక్రైం: జిల్లాకేంద్రంలో సుందరీకరణ పేరుతో చేపట్టిన జంక్షన్లు ప్రమాదాలకు నిలయంగా మరాయి. మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఈ మార్గం గుండా వేలాది సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఐబీ చౌరస్తా నుంచి ఏసీసీ వరకు రద్దీగా ఉండే ఈ దారి ఇప్పుడు జంక్షన్ల నిర్మాణంతో పద్మవ్యూహాన్ని తలపించే రీతిలో ఉంది. లక్సెట్టిపేట వైపు నుంచి వచ్చే భారీ వాహనాలను పట్టణంలోకి వెళ్లకుండా వైశ్యభవన్ నుంచి లక్ష్మి టాకీస్ వరకు చేరుకునేలా నిర్మించిన బైపాస్ విస్తరణ పనులు గత మూడేళ్లుగా కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా ఐబీ చౌరస్తా మొదలుకొని వెంకటేశ్వర్ టాకీస్ చౌరస్తా, బెల్లంపెల్లి చౌరస్తా, లక్ష్మిటాకీస్ చౌరస్తాను అధునాతనమైన హంగులతో రూ.4 కోట్లతో జంక్షన్ల నిర్మాణం చేపట్టారు. అసలే ఇరుకు రోడ్లు పైగా జంక్షన్లు నిర్మాణం చేపట్టిన చౌరస్తాలు ఇరుకుగా ఉన్నాయి. జంక్షన్ల నిర్మాణంతో ట్రాఫిక్ సిగ్నల్స్ తొలగించడంతో వాహదారులు ఇష్టారీతిన వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదు. ట్రాఫిక్‌ను నియత్రించాల్సిన వారు ఫొటో తీయడానికే పరిమితమయ్యారని విమర్శలున్నాయి.

రోడ్డు జంక్షన్ల వద్ద ఇరుకుగా..

పట్టణంలో సుందరీకరణ పేరుతో మున్సిపల్ నిధుల నుంచి రూ.4 కోట్లతో నాలుగు జంక్షన్లను విస్తరణ (ఐలాండ్ మాదిరిగా) చేసేందుకు నాలుగు నెలల క్రితమే పనులు ప్రారంభించారు. ముందస్తు ట్రాఫిక్ సమస్యకు తగిన ఏర్పాట్లు చేయకుండానే ఇదివరకు ఉన్న సిగ్నల్ తొలగించి ఆఘమేగాల మీద పనులు ప్రారంభించారు. జంక్షన్లను విస్తరణ చేసి వదిలేశారు. రోడ్డు జంక్షన్ల వద్ద ఇరుకుగా మారింది. వాహనదారులు ఎటువైపునుంచి ఎలా వెళ్లాలో తెలియకపోవడం, సిగ్నల్స్ లేకపోవడంతో ఇష్టారీతిన వెళ్తున్నారు.

కనిపించని సైన్‌బోర్డులు

రోడ్డు పనుల్లో భాగంగా మరమ్మతు చేపట్టినప్పుడు అక్కడ నెమ్మదిగా ఇలా వెళ్లండి అంటు ఏర్పాటు చేయాల్సిన సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు కనిపించడం లేదు. ఎక్కడ కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రివేళ ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. ఇప్పటికే వెంకటేశ్వర్ టాకీస్, లక్ష్మి టాకీస్ చౌరస్తాలో జంక్షన్ నిర్మాణం చేసిన సిమెంట్ సర్కిల్‌కు ఢీకొని గతనెల 28న జిల్లాకేంద్రంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన డిగ్రీ విద్యార్థి రవితేజ(21) మృతిచెందాడు, వెంకటేశ్వర టాకీస్ చౌరస్తాలో గుర్తుతెలియని ఓ ద్విచక్ర వాహనదారుడు ఓ మహిళ స్కూటీని రాంగ్ రూట్‌లో వచ్చి ఢీకొట్టి పారిపోయాడు.

జంక్షన్ పనులు పూర్తిచేయాలి



జంక్షన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి. సిగ్నల్ లేకపోవడంతో వాహనదారులు ఇష్టారీతిన వెళ్తున్నారు. జంక్షన్ ఏర్పాటు కావడంతో ఎటువైపు నుంచి ఎటు వెళ్లాలో అర్థం కావడం లేదు.

– మనోజ్‌కుమార్, మంచిర్యాల

రోడ్డు ఇరుకుగా ఉంది



జంక్షన్ల విస్తరణ బాగానే ఉంది. జంక్షన్ల వద్ద సర్కిల్ విశాలంగా చేయడంతో ఇరువైపులా రోడ్డు ఇరుకుగా మారింది. దీంతో వాహనాలపై వెళ్లాలంటే భయమేస్తుంది. సర్కిల్ విస్తరణతోపాటు చుట్టూ రోడ్లు వెడల్పు చేయాలి. త్వరగా పనులు పూర్తి చేసి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి.

– తిరుపతి, మంచిర్యాల

చేప మందుకు విశేష స్పందన



చేపమందు వేస్తున్న భూలక్ష్మీ



చేపమందుకు క్యూ కట్టిన జనం

దండేపల్లి: మృగశిరకార్తె ప్రవేశం సందర్భంగా ఆస్తమా, ఉబ్బసం, వ్యాధిగ్రస్తులకు దండేపల్లి ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం నిర్వహించిన ఉచిత చేపమందు పంపిణీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన రంగసాయి ప్రేంసాగర్ దంపతులు చేప మందును వేశారు. కార్యక్రమాన్ని ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ భూమన్న ప్రారంభించారు. వలంటీర్లుగా గ్రామానికి చెందిన పలువురు సేవలందిస్తూ, వచ్చిన వారికి చేపమందు వేశారు. దీని కోసం ఒకరోజు ముందుగానే వచ్చి ఉన్నవారికి దాతల సహకారంతో భోజన వసతి కల్పించారు. జిల్లాతోపాటు వివిధ జిల్లాల నుంచి జనం అధికసంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీసులు మందు కోసం వెళ్లేవారిని క్యూ పద్ధతిన పంపించారు.

చేపలకు భలే గిరాకీ

దండేపల్లిలో చేపలకు భలే గిరాకీ ఏర్పడింది. చెరువుల వద్ద, చేపల విక్రయాల వద్ద వీటి కొనుగోలుకు జనాలు ఎగబడ్డారు.

జాలరికి చిక్కిన బంగారు తీగ చేప

నెన్నెల: మండలంలోని గంగారాం గ్రామానికి చెందిన బింగి మల్లేశ్ అనే జాలరికి ఊర చెరువులో వల వేయగా శుక్రవారం 2 కిలోల బంగారు తీగ చేప చిక్కింది. బంగారు తీగ చేప దొరకడం ఇదే మొదటిసారి కావడంతో మత్స్యకారులు ఆశ్చర్యపోయారు. చేపను చూసిన జనం తెగ సంబరపడ్డారని జాలరి 'సాక్షి'కి తెలిపారు.



బంగారు తీగ చేపను చూపిస్తున్న జాలరి

రేపు కవి సమ్మేళనం

మంచిర్యాలఅర్బన్: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ అస్థితత్వం–సాధించిన ప్రగతిపై ఆదివారం కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు డీఈవో యాదయ్య తెలిపారు. ఈనెల 6లోగా కవితా ప్రతులను డీఈవో కార్యాలయంలో అందించి పేర్లు నమోదు చేసుకున్న వారందరూ హాజరుకావాలని సూచించారు. కవితాగానానికి రెండు నిమిషాల వ్యవధి ఉంటుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



మంచిర్యాలటౌన్: దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మంచిర్యాలటౌన్: సీఎం కేసీఆర్ మంచిర్యాల పర్యటనను నిరసిస్తూ జిల్లాకేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలు చేయకుండా ప్రజలను కేసీఆర్ మోసం చేశారని, మరోసారి మోసం చేసేందుకు జిల్లాకు వస్తున్నారని అన్నారు. గత రెండేళ్లుగా కాళేశ్వరం బ్యాక్‌వాటర్‌తో వేలాది ఎకరాల పంట నష్టం జరిగితే, రైతులకు పరిహారం చెల్లించలేదని అన్నారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని, దళితులకు దళితబంధు ఇవ్వకుండా సీఎం ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బోయిని హరికృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిమల్ల అశోక్, కుర్రె చక్రి, పట్టణ అధ్యక్షుడు రాకేశ్ రెన్వా, కార్యదర్శి మద్ది సుమన్, మోర్చా నస్పూర్ పట్టణ అధ్యక్షుడు సిరికొండ రాజు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లిరూరల్: బెల్లంపల్లిలోని పాతబస్టాండ్ ఏరియా వద్ద బీజేపీ,బీజేవైఎం శ్రేణులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడి రమేష్,బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు భూపెల్లి అజయ్, నాయకులు ఉన్నారు. అంతకుముందు 8 మంది బీజేవైఎం శ్రేణులు అదుపులో తీసుకున్నారు. పలువురు నాయకులను అరెస్ట్‌లు చేసి స్టేషన్లకు తరలించారు. నాయకులు సురేష్, రాజేష్, సల్మాన్ పాల్గొన్నారు.

'పోడు' పట్టాల పంపిణీలో జాప్యం చేయొద్దు

జన్నారం: రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు సాగు చేసుకున్న పోడు భూముల పట్టాల పంపిణీలో జాప్యం చేయొద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్ కోరారు. మండల కేంద్రంలో సీపీఎం నాయకుడు అబ్దుల్లాతోపాటు 80 మంది గిరిజనులు శుక్రవారం సీపీఐలో చేరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జన్నారం మండలం ధర్మారం, బాదంపల్లి, గొండుగూడ, ఆదివాసి గిరిజనుల సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు. పోడు పట్టాలిచ్చేదుకు ప్రభుత్వం సర్వే పూర్తి చేసిన, అమాయక గిరిజనుల సాగుదారులపై అధికారులు కక్షపూరిత వైఖరి అవలంబించడం సరికాదన్నారు. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఖలిందర్ అలీఖాన్, నాయకులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, మండల కార్యదర్శి తిరుపతి, కన్వీనర్ విజయ్, నాయకులు దేవవరం, రాజేశం, రమణారెడ్డి పాల్గొన్నారు.



అబ్దుల్లాకు కండువా కప్పుతున్న శంకర్

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బెల్లంపల్లిరూరల్: బెల్లంపల్లిలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతు దృష్ట్యా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని కన్నాల బస్తీ, టేకులబస్తీ, బజారు ఏరియా, గాంధీనగర్, కాల్‌టెక్స్, పెద్దనపల్లి ప్రాంతాల్లో ఉదయం 6 నుంచి 10 గంటలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

పాత కలెక్టరేట్‌ను అప్పగించాలి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): జిల్లాకేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనాన్ని బాలికల హాస్టల్‌కు తిరిగి అప్పగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయాలు కాదు బదులు, కళాశాలు కట్టించాలని కోరుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎలాంటి ప్రగతి లేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ముందస్తు అరెస్టులు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

దరఖాస్తుల ఆహ్వానం

బెల్లంపల్లిరూరల్: రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 25న హైదరాబాద్‌లో వివిధ రంగాల్లో తెలంగాణ రత్న, ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్–2023 ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈ.ఎస్.ఎస్ నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. సమాజసేవ, పర్యావరణ పరిరక్షణ, వృద్ధుల, వికలాంగుల, విద్య, వైద్యం, సాహిత్యం తదితర రంగాల్లో సేవలందిస్తున్నవారు అర్హులని పేర్కొన్నారు. తమ ప్రతిభ తెలియజేసేలా సర్టిఫికేట్స్, ఫొటోలు, పత్రికల క్లిప్పింగ్స్, జిరాక్స్ ప్రతులతోపాటు నాలుగు పాస్‌ఫొటోలు జతపర్చి ఈనెల 15లోగా సికింద్రాబాద్‌లోని ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీని సంప్రదించాలని ఆయన సూచించారు.

సీఎం సభకు తరలిన నాయకులు



తరలివెళ్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి



చెన్నూర్: తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



భీమారం నుంచి బస్సులో తరలివెళ్తూ..

మందమర్రిరూరల్/చెన్నూర్/చెన్నూర్‌రూరల్/జైపూర్/దండేపల్లి/భీమారం/భీమిని/కోటపల్లి: మంచిర్యాల జిల్లాకేంద్రంలో శుక్రవారం నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు బీఆర్ఎస్ శ్రేణులు బయల్దేరి వెళ్లారు. జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఎంపీపీ మంగ, జెడ్పీటీసీ వేల్పుల రవి, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్, మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తదితరులు వెళ్లారు. చెన్నూర్ నుంచి 5 వేల మంది తరలివెళ్లేందుకు ప్రభుత్వ విప్ బాల్కసుమన్ బస్సులు ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ కృష్ణ, జడల మల్లేశ్ వెళ్లారు. ఎంపీపీ బాపు, జెడ్పీటీసీ తిరుపతి, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ రత్న సమ్మిరెడ్డి, సర్పంచులు తరలివెళ్లారు. జైపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరవిందర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు తరలగా, దండేపల్లి నుంచి ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు వెళ్లారు. భీమారం, భీమిని, కన్నెపల్లి, కోటపల్లి మండలాల నుంచి పలువరు వెళ్లారు. కోటపల్లి మండలం జనగామ ఎంపీటీసీ అధ్వర్యంలో వెంచపల్లి, సుపాక నుంచి నాలుగు బస్సుల్లో బయల్దేరారు.



భీమిని: జన్కాపూర్ నుంచి వెళ్తున్న నాయకులు



జైపూర్: తరలివెళ్తున్న నాయకులు



పొక్కూరు నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



పోలీస్ స్టేషన్లోనే గ్రూప్‌-1 పరీక్షకు ప్రిపేర్ అవుతున్న తుల ఆంజనేయులు



దండేపల్లి: అరెస్టయిన బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ నాయకులు




మంచిర్యాలలో ప్రజాసంఘాల నాయకులు

నాయకుల ముందస్తు అరెస్టు

జిల్లాలో కేసీఆర్ పర్యటన సందర్భంగా బీజేపీ నేతలు, ప్రతిపక్షాల నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. మంచిర్యాలలో గ్రూప్‌–1 పరీక్షకు ప్రిపేర్ అవుతున్న బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి తుల ఆంజనేయులను స్టేషన్‌కు తరలించారు. ఆయన స్టేషన్‌లో పుస్తకాలతోనే ప్రిపేర్ అయ్యాడు. చెన్నూర్‌లో శ్రీనివాస్, మహేశ్, బాపాగౌడ్, ఖలీల్, సంకె రవి, అవేజ్, చందుతోపాటు మరో కొందరిని అరెస్ట్‌చేశారు. దండేపల్లిలో పలువురి నాయకులను స్టేషన్‌కు తరలించగా తర్వాత సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. హాజీపూర్‌లో తిరుపతి, బత్తిని స్వామి, రాజేశ్, సత్యంతోపాటు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతిని అరెస్ట్‌చేశారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఫయాజ్, బీజేపీ మండల అధ్యక్షులు విశ్వంభర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధానకార్యదర్శి నగేశ్ జైపూర్ పోలీసుల అదుపులో ఉన్నారు. జన్నారంలో నాయకులు, గల్ఫ్ కార్మికులను అరెస్ట్ చేశారు. వేమనపల్లిలో మల్లేశ్, మధుకర్, సుధాకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్, లక్ష్మణ్, నస్పూర్‌లో కాంగ్రెస్ మున్సి పల్ ఫ్లోర్ లీడర్ వేణు, సీపీఐ నాయకుడు మేకల దాసు, సంపత్‌రెడ్డి, రాజు, బీజేపీ, టీడీపీ నేతలను సీసీసీ నస్పూర్, శ్రీరాంపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా నాయకుడు నాగేంద్రప్రసాద్‌ను ముందస్తు అదుపులో తీసుకున్నారు. నేతల అక్రమంగా అరెస్టు ను సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లాల్‌కుమార్ ఖండించారు. – సాక్షి నెట్‌వర్క్

సెక్యూరిటీ గార్డ్స్‌కు వేతనాలు చెల్లించాలి



కార్యదర్శికి వినతిపత్రం అందిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్

చెన్నూర్: చెన్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌కు వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 21 గెజిట్ చేయాలని కోరు తూ కార్యదర్శి రామాంజనేయులకు శుక్రవారం వినతిపత్రం అందించినట్లు సెక్యూరిటీ గార్డ్ రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా పని చేస్తున్న తమకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు చేయాలన్నారు. ఏజెన్సీల వేతనం చెల్లింపులో అవకతవకలకు పాల్పడుతున్నారని తెలిపారు. సెక్యూరిటీ గార్డ్స్ జనార్దన్, అన్వేష్ పాల్గొన్నారు.